తురగా (వొచర్ల) జయశ్యామల

# సంకెళ్ళు

'సహారీ' బొంబే ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు విద్యుద్దీపాల కాంతిలో కొత్త పెళ్ళికూతురు ముఖంలా కళకళలాడిపోతుంది.

రెండు నెలల క్రిందట ఆఫీసువాళ్ళు ఏదో స్పెషల్ ట్రైనింగ్ కోసం మూర్తిని కెనడా పంపారు. మూర్తి ట్రైనింగ్ పూర్తి చేసుకొని, ఈ రాత్రి వస్తున్నట్లు కేబుల్ వచ్చింది. అందుకే అతనిని రిసీవ్ చేసుకోవాలని మరిది విజయ్‌ని తీసుకొని ఎయిర్‌పోర్టుకి వచ్చింది మాలతి.

ఇంటర్‌నేషనల్ ఫ్లైట్స్ వచ్చేవి వెళ్ళేవి అంతా అర్ధరాత్రి సమయంలోనే.

సహారీ ఎయిర్‌పోర్టు ఎంతో ఆధునికమైన సదుపాయాలతో రెండు మూడు సంవత్సరాల క్రితమే నిర్మితమైంది. సహారీ ఎయిర్‌పోర్టు చూస్తూ వుంటే ఎక్కడో ఫారిన్ కంట్రీలో వున్నట్లుగానే వుంటుందిగాని, ఇండియాలో వున్నట్టుగానే అనిపించదు. విమానాలు మెల్లగా రన్‌వే మీద పరుగెత్తుకుంటూ వచ్చి బిల్డింగు దగ్గరగా ఆగిపోతాయి. ప్లేన్ అలా వచ్చి ఆగగానే ఏరో బ్రిడ్జెస్ వచ్చి డోరుకి అటాచ్ అవుతాయి. విమానంలోంచి ప్రయాణీకులు సరాసరి ఓ కారిడార్‌లోంచి నడిచి వచ్చేసినట్లుగా, బాగేజీ ఇచ్చేచోటుకు వచ్చేయవచ్చు.

మాలతి పైన రెయిలింగు మీద చేతులాంచి క్రిందకు చూస్తుంది. విజయ్ పక్కనే నిలబడి ఏదో మాట్లాడుతున్నాడు.

క్రింద విశాలమైన ప్రదేశమంతా కారు పార్కింగ్ ప్లేసు. రకరకాల కార్లు, రకరకాల కిళ్ళు, చెదరగొట్టే రంగుల్లో లెక్కకు మించి తళతళలాడిపోతూ బారులుతీర్చి పార్కు చేసి వున్నాయి. పైనుంచి అలా క్రిందకు చూస్తుంటే మహాద్భుతంగా వుంటుంది. అక్కడంతా చూస్తుంటే అసలు ఇండియాలోనే వున్నామా? లేక ఏ విదేశంలోనయినా వున్నామా? అనిపిస్తుంది. ఫారిన్, ఫారిన్ అని ఎందుకు కలవరించిపోతారో అర్థం కాదు. డబ్బుండి, ఓపిక, టైము, అన్నింటికి మించి కాస్తంత కళాహృదయమూ వుంటే చూడాల్సినవి ఎన్నో గొప్పవి, అందమైనవి ప్రదేశాలు ఇండియాలోనే వున్నాయి. సిటీకి బొంబేలో నారిమన్‌పాయింట్ దగ్గర రాత్రిళ్ళు, లైట్లు వెలుగుతున్న సమయంలో చూస్తే సరిగ్గా న్యూయార్క్ సిటీలో వున్నట్లుగా వుంటుందంటారు చాలామంది.

"మీరు... మీరు...మాలతికదూ!" క్రిందకు చూస్తూ ఆలోచిస్తున్న మాలతి పక్కనే మాటలు వినిపించడంతో వులిక్కిపడి తలతిప్పి చూసింది.

"అతను!" ఎదురుగా, అతనిని చూసి ఎన్ని సంవత్సరాలైనా సరే పోల్చుకోగలదు మాలతి.

"ఓహ్... మీరు ఇక్కడ...!" అంతకు మించి మాట్లాడలేకపోయింది మాలతి.

"ఒకరు వస్తున్నారు. ఫ్రెండొకతను వస్తున్నాడు. రిసీవ్ చేసుకోవాలని వచ్చాను... మీరు"

అతను మాట్లాడుతుంటే అతని వాయిస్‌లోని ఒకవిధమైన గంభీరత మాలతి హృదయంలో తాకుతూ ఆరు సంవత్సరాల తర్వాత వింటున్నా సరే... అతని కంఠంలోని గాంభీర్యానికి ఆ స్వరంలోని ప్రత్యేకతకి ఒళ్ళు ఒక్కసారి ఝల్లుమంది. హృదయపులోతుల్లో ఎక్కడో... ఎక్కడో... పొరల మధ్య దాగి అస్పష్టమైన స్పందన కదలిక ప్రారంభించింది.

మాలతి చెప్పింది ఎయిర్‌పోర్టుకి ఎందుకు వచ్చిందో.

"ప్రస్తుతం నేనిక్కడే వుంటున్నాను. ఇక్కడ జాబ్ వచ్చి ఆరు నెలలయింది. అంధేరీలో బంధువుల యింట్లో పేయింగ్ గెస్టుగా వుంటున్నాను..."

"మరి బొంబే వచ్చి ఆరు నెలలయినా కనిపించలేదేం? నేనిక్కడే వున్నానని తెలియదా మీకు?"

"ఎప్పుడో...ఎవరో చెప్పినట్లుగా గుర్తు కాని ఖచ్చితంగా ఇక్కడే వున్నారని తెలియదు!"

ఆ మనిషిలో ఎక్కడా మార్పు అనేది లేదు. ఆరు సంవత్సరాల క్రితం అతను చూసినప్పుడెలా వున్నాడో, ఇప్పుడూ అలానే వున్నాడు. అదే నవ్వు... అదే చూపు... అదే మాట.

"మీ ఫామిలీని తీసుకురావాల్సింది!" ఏదో తెల్సుకోవాలనే కుతూహలంతో అడిగింది మాలతి.

అతను నవ్వేశాడు, "కొన్నాళ్ళు నన్నిలా హాయిగా బ్రతకనివ్వండి బాబూ" అంటూ.

విజయ్‌ని అతనికి పరిచయం చేసింది. తర్వాత ఎదురుచూస్తున్న ప్లేన్ లేండ్ అవబోతూందని అనౌన్స్‌మెంటు వినిపించేవరకు అలా ఏవో కబుర్లు చెప్పుకుంటూనే వున్నారు.

నిశ్చలంగా, నిశ్శబ్దంగా వున్న కొలనులో రాయిపడితే అలలు లేచినట్లుగా అతనిని చూడగానే మాలతి మనసులో ఏవో అలలు... స్పందన... మరేవో భావాలు... ఎప్పటికో, ఏమిటో ఆలోచనలు...

ఎయిర్‌పోర్టులో కనిపించిన రెండు నెలల తర్వాత కాబోలు...స్టెర్లింగులో ఏదో ఇంగ్లీషు పిక్చరుకెళ్ళారు మూర్తీ, మాలతీ.

అతను మళ్ళా అక్కడ కనిపించాడు.

ఎందుకో అతని స్వరం విన్నా, పేరు విన్నా నాదస్వరం విన్న నాగుపాములా హృదయం పడగవిప్పి ఆడుతుంది మాలతికి.

పది నిమిషాలు ఆ మాటా ఈ మాటా మాట్లాడి "అప్పుడప్పుడూ వస్తూండండి మా యింటికి!" అంటూ అతనిని యిన్వైట్ చేసి ఆహ్వానించాడు మూర్తి.

"తప్పకుండా!" అతను నవ్వుతూ అన్నాడు.

అనడమేకాదు...తర్వాత అతను తరచూ కాకపోయినా అప్పుడప్పుడూ వస్తూండేవాడు.

**కాని, మనసుకు పగ్గం వెయ్యగల శక్తి మాలతికి ఎక్కడిది? ఏ పని చేస్తోన్నా, చివరికి మూర్తిపక్కన వున్నా అతని గురించే ఆలోచనలు.... ఈ మనసునిలాగే సాగనిస్తే దీని పరిణామం ఏమిటి? అతన్ని కనిపించొద్దంటే?**

ఆకాశవీధులు అతని గాన్నే హృదయం
అతివ తప్పిపోతున్నట్లుగా కీలవరాగింది

కాలేజ్ వదిలాక.. అంటే ఆరు సంవత్సరాల తర్వాత ఎయిర్ హోస్టెస్‌లో ప్రొసీండిపతిది ఆ రోజుల్లో కాలేజీలో త్రి అమ్మాయిలకీ, అమ్మాయిలకీ అతనో హీరో... అతనంటే చెప్పలేనంత క్రేజు అందరికీ... ముఖ్యంగా అతని స్వరంలో వున్న మాధుర్యమేమిటో గానీ, అమ్మాయిలందరూ పడి చచ్చిపోయేవారు. అతను పాటలు ఎంతో చక్కగా పాడేవాడు అలా ఘంటసాల, ఇలా రఫీల బాణీలో వున్న 'మెలోడీ' ఏదో అతని కంఠస్వరంలోనూ వుండేది కాలేజ్ ఫంక్షన్స్‌లోనూ, అప్పుడూ ఎక్కడైనా అనగీతం పాడాడంటే. వింటూన్న శ్రోతల హృదయాలు చిత్రమైన బాధలో విలవిలలాడేవి



అతనితో గలగలపారే సెలయేటిలాంటి చైతన్యం... విజ్ఞానపు జిజ్ఞాసలో వెళ్ళిపోయే అతని కళ్ళు... పదిమందిలో వున్నా అట్టే పట్టేసుకోగల ప్రత్యేకత... అతని స్వరంలోని ఆ మాధుర్యం... మాలతికి తెలియకుండానే అతన్ని ఆరాధించేలా చేశాయి అతన్ని చూడగానే గుండె లోతుల్లో అలజడి. మరేదో స్పందన. అతని దగ్గరకు వెళ్ళి అతనితో కబుర్లు చెప్పాలని మిగతా అమ్మాయిల్లా ఎప్పుడూ అనిపించేది కాదు. దూరదూరంగా వుండిపోయేది కాని ఒక్కరోజైనా సరే, రోజులో ఒక్కసారయినాసరే అతను కనిపించకుండా వుంటే, హృదయం విలవిల్లాడిపోయేది.

ఫైనలియర్ ఎగ్జామ్స్ ఇంక అయిపోతాయనగా అప్పుడు మొదలయింది ఆమెలో ఏదో ఆరాటం... అతనితో ఒక్కసారి మాట్లాడాలని తన మనసువిప్పి అతనికి చెప్పాలని... ఊహూ.. చెయ్యలేకపోయింది మాలతి కళ్ళు రాకుండానే. అక్కయ్యలలాగే మాలతికి కూడా మంచి సంబంధం చూసి వివాహం చేశారు ఆమె తండ్రి

ఆ తర్వాత వైవాహిక జీవితం... తన భర్త తన సంసారం... పిల్లలు... అతన్ని మరిచిపోయింది. ఎప్పుడో రాత్రివేళ పిల్లని వెళ్ళక్క ఒంటరిగా వున్నప్పుడు, చాలా ఇష్టమైన కవి గీతాలు చదువుతున్నప్పుడు... లైట్ డిమ్‌గా చేసి, సోఫాలో అలా అలవోకగా ఒరిగి, కళ్ళు మూసుకొని, పంకజ్ మల్లిక్‌నో, ఘంటసాలనో, రఫీనో వింటూన్నప్పుడు... ఎందుకో తెలీకుండా అతనే మదిలో మెదిలేవాడు... అదొక అందమైన అనుభూతిగా మదిలో మిగిలిపోవాలనుకునేది... కాని కాని... ఇప్పుడు తిరిగి అతనిప్పుడే.

* * *

మూర్తీ! మీ ఆవిడకి పెద్దగా చెప్పుకోతగ్గ వ్యాధి ఏమీ లేదు కాని. మనసులో ఏదో వ్యధ వుందేమోననిపిస్తోంది" డాక్టర్ భాటియా వెళుతూ వెళుతూ అన్న మాటలు మూర్తికి చాలా ఆశ్చర్యం కలిగించాయి

"తన భార్యకి... మాలతికి మనసులో వ్యధా? ఏమిటో ఎంత ఆలోచించినా అర్థం కాలేదు మూర్తికి అయోమయంగా అనిపించింది

"చూశావా, మాలా! డాక్టర్ భాటియా ఏమన్నాడో... నీకసలు ఏ అనారోగ్యమూ లేదుట.

కానీ, మనసులో ఏదో వ్యథ పడుతున్నావన్నాడు. ఏమిటి!" భార్య పక్కగా మంచం మీద కూర్చుంటూ అడిగాడు మూర్తి.

భర్త మాటలకు ఉలిక్కి పడింది మాలతి. ఒకసారి అతనివంక చూసి చూపులు తిప్పేసుకొందిగాని, జవాబు చెప్పలేదు అతనికి.

"చూడు, మాలా! నువ్విలా మనసులో ఏదో బాధ పెట్టుకొని, కుమిలి పోవడం నాకేం నచ్చలేదు నీకు నేను ఏం తక్కువ చేసాను చెప్పు! ఒకవేళ నాకు తెలియకుండానే నిన్ను బాధపెడుతున్నానేమో! ఏదేకంగానయినా! నాకు చెప్పొచ్చు కదా ఆ విషయం నా దగ్గర దాపరికమెందుకు నీకు" మూర్తి మాలతి భుజాలచుట్టూ చేయివేసి, ఆమె ముఖంలోకి చూస్తూ ప్రేమగా అడిగాడు.

ఆ అనురాగానికి మాలతి కళ్ళు జలపాతాలయ్యాయేగాని. జవాబీయలేదు.

"మాలా! నీలో నువ్వే ఇలా కుమిలిపోతూంటే భరించలేను చూడు ఇదివరకటి కంటె ఎంత చిక్కిపోయావ్...చూడు. ముఖం ఎలా పీక్కుపోయిందో...నీకేం కావాలన్నా తెచ్చిస్తాను... నువ్వేం చెయ్యమన్నా చేస్తాను. చెప్పు" మూర్తి ఒక రకమైన ఉద్వేగంతో అంటూ. మాలతి చెక్కిలిమీద మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు.

అప్పటికి జవాబు చెప్పలేక పోయింది మాలతి మార్దవంతో కూడిన మూర్తి మాటలు...హృదయానికి సూటిగా తాకి దుఃఖం తెప్పిస్తుంటే, బలవంతాన అదిమి పెట్టుకుంటూ కన్నీళ్ళు తుడుచుకొంది.

"డాక్టర్ భాటియా నాకు ఆప్తమిత్రుడు... నీకు తెల్సుకదా! అతనేమీ అబద్ధం చెప్పడు మనతో... అనవసరమైన ఆలోచనలతో మనసు పాడు చేసుకోకు అలా దిగులు పడవలసిన సమస్యలేమున్నాయి నీకు ఒకవేళ వుంటే నాతో పంచుకోవచ్చు కదా! ఇలా నీలో నువ్వే కృంగి పోవడం ఎందుకు?" భర్త అనురాగ పూరితంగా అడుగుతూన్న కొద్దీ మాలతి అంతరంగం బాధతో ముడుచుకుపోసాగింది.

ఒక్కొక్కసారి చెడుని ఎలా భరించలేమో, అతి మంచితనాన్ని కూడా అలాగే భరించలేము.

నిజానికి మాలతి స్థితి అలాగేవుంది.

"సరే, ఆఫీసుకి టైమవుతూంది నేను వెళ్ళి రానా?" అన్నాడు మూర్తి. మాలతి ఏమడిగినా జవాబు చెప్పకపోవడంతో

అతనలా అడగగానే 'ఊ' అంటూ వెంటనే తలూపింది.

మూర్తి గబగబ తయారయి ఆఫీసుకు వెళ్ళి పోయాడు. అతనలా వెళ్ళిపోగానే అంతవరకు ఎంతో బలవంతంమీద నిగ్రహించుకొన్న దుఃఖం ఒక్కసారి ఉప్పెనలా పొంగుకు వచ్చింది. దిండులో ముఖం దాచుకొని వెక్కి వెక్కి ఏడ్చింది ఎప్పటికోగాని ఆ దుఃఖపు పొంగు తగ్గలేదు.

భర్త అలా నొక్కి నొక్కి అడుగుతూంటే ఏం చెప్పగలదు మాలతి. 'తన మనసు పర పురుషుడిపైన వుందని, ఆవ్యక్తి కోసం మనసు తపిస్తోందని చెప్పగలదా?

ఒకవేళ చెప్పినా భర్త ఎంత ఉదాత్తుడంటే నవ్వుతూ తీసుకోగలడు ఆ విషయాన్ని. కాని... కాని... మనుష్యుల్ని ఒక్కోసారి చెడుకంటే. మంచే ఎక్కువగా భయపెడుతుంది. అంత ఉదాత్తత... అంత మంచి తనాన్ని భరించగలదా? నిజానికి మూర్తి ఏ రకంగానూ తనకి లోటు చెయ్యలేదు... చెయ్యడుకూడా! భర్త రూపసి మంచి జీతగాడు... మంచి పోష్ ఏరియాలో అధునాతనమైన అన్ని హంగులతో ఇరవై అంతస్తుల బిల్డింగులో, తొమ్మిదో అంతస్థులో చక్కని ఫ్లాట్ తనని కావాలని చేసుకున్నాడు.... తను అడగకపోయినా తన మనసుకు నచ్చేటట్లు నడుచుకునే వ్యక్తి... పనిచేస్తే ఎక్కడ అలసిపోతుందోనని.... తనని కంటిరెప్ప కంటె మిన్నగా... పువ్వుకన్న మెత్తగా... అపురూపంగా చూసుకుంటాడు మూర్తి తమ ప్రేమ సామ్రాజ్యంలో ఉదయించిన యువరాజు... యువరాణి సంతోష్ షీలా... బంగారు బొమ్మల్లా వుండి, ముద్దు ముద్దు మాటలతో, చేష్టలతో తనని అలరించే పిల్లలు...

కాలం ఎలా గడిచిపోతూందో తెలియలేదు.

అటువంటిది, ఇన్నేళ్ళ తర్వాత తిరిగి అతను మాలతికి కన్పించి మనసులో కల్లోలం కల్పించాడు.

అతను వచ్చినప్పుడల్లా షీలాని ఎంతో ముద్దు చేస్తాడు అతని ప్రతిచేతలో స్నేహ పూర్వకమైన సద్భావమేగాని. అసభ్యత కించిత్ కూడా వుండేదికాదు... అతని మనసులో ఏముందో తెలియదు... అతనేమనుకున్నా, తన గురించి తక్కువగా గాని, ఎక్కువగా గాని. అంచనా వేసుకున్న మాలతి అతనిని అభిమానించడం మానలేదు... మానదు కూడా! అది ఆమె బలహీనత. ఈ మధ్యన తన ప్రతి ఆలోచనల్లోనూ,

అతనెక్కువ చోటుచేసుకోవడం గుర్తించక పోలేదు మాలతి అది తప్పు... తను వివాహిత పైగా యిద్దరు పిల్లలతల్లి.. తనని ప్రేమగా చూసుకునే భర్తకు ద్రోహం చేసినట్లు కాదూ... అతను ఒక మంచి స్నేహితుడు... అంతే... తనని తాను ఎన్నోసార్లు హెచ్చరించుకునేది మాలతి.

కాని మనసుకు పగ్గం వెయ్యగల శక్తి మాలతికి ఎక్కడిది? ఏ పని చేస్తోన్నా. చివరికి



**తేడా**

"పచ్చడికి చట్నీకి తేడా ఏమిటి?" అడిగాడు గోపాల్. భూపాల్ ని

"పెళ్ళాం చేసింది పచ్చడి. పక్కింటావిడ ఇచ్చింది చట్నీ" అన్నాడు భూపాల్

-బి ఎ. రాజు (అముదాలవలస)

**అర్థమైంది**





## చెత్త

భోజనం చేస్తూ ముఖం అదోరకంగా పెట్టాడు చలపతి.

"ఏమిటండీ?" ఆదుర్దాగా అడిగింది కాంత

"ఏంలేదు, బెల్లకథల పోటీ పెట్టారుగానీ, చెత్తకూరల పోటీ పెట్టరాని ఆలోచిస్తున్నా..." అన్నాడు చలపతి.

- చిన్ని (రాజమండ్రి)

మూర్తి పక్కనున్నా అతని గురించే ఆలోచనలు... ఈ మనసునిలాగే పోగనిస్తే దీని పరిణామం ఏమిటి? అతనిని తనకు కనిపించని విధంగా దూరంగా పొమ్మని చెబితే... ఎలా చెప్పగలుగుతోంది! అలా చెప్పగలిగే అధికారం తనకేముంది? మానసిక సంఘర్షణతో సతమతమైపోతూంది మాలతి

ఎందుకో ఎప్పుడూ అతనెదురుగావుంటే బాగుండుననీ... అతని కళ్ళల్లోకి చూస్తూ కూర్చోవాలని... ఏమిటీ వ్యామోహం! ఈ వ్యామోహం తననెంత వరకు తీసుకెళుతోంది? తన మనసుని కంట్రోల్ చేసుకోలేనంత బలహీనురాలా తను? ఎంతో అనురాగంగా, అపురూపంగా చూసుకునే భర్తకు. తన మనసులో మరో వ్యక్తిని ఆరాధిస్తోందని తెలిస్తే... భగవాన్. ఏమిటి చెయ్యాలి నేను... నన్ను బలహీనురాల్ని చెయ్యకు ప్రభూ...! దేవుని ఎదుట నిలబడి ఎడ్చేసింది మాలతి

* * *

రోజులు గడుస్తున్నాయి. మాలతిలో మానసికంగా ఏదో భయం చోటుచేసుకొంది. తనమీద తనకే నమ్మకం పోతూంది. ఏ క్షణంలో నయినా ఏదైనా తప్పు చేస్తానేమోనన్న భయం పట్టుకుంది

అతని రాకపోకలు ఇదివరకుటికంటే ఎక్కువయ్యాయి. 'అంకుల్, అంకుల్' అంటూ పిల్లలిద్దరూ అతనికి బాగా చేరువయ్యారు అతనిలో ఏ ప్రత్యేకత చూసి ఇంతగా మతిపోగొట్టుకుంటూందో మాలతికి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. కాని, తనకు తెలియకుండానే అయస్కాంతంలా ఆకర్షిస్తున్నాడతను. మాలతిలోని పిచ్చి మరోమెట్టు పైకెక్కింది అతనిని చూడకుండా... అతనికి దూరంగా వుండలేనేమో ననిపించసాగింది...

పక్కమీద పక్కనే పడుకున్న మూర్తి ఏదో చెబుతున్నా పరధ్యానంగా అన్యమనస్కంగా వుంటోంది. ప్రతి పనిలోను పరధ్యానం ఎక్కువయింది. ఎప్పుడూ తళతళలాడే ఆ కళ్ళల్లో కాంతి తరిగి, చెక్కిళ్ళు పాలిపోయాయి

మూర్తి ఎన్నోసార్లు అడిగాడు, "మాలా! అలా వున్నావేం!" అని.

"ఎలా వున్నాను? బాగానే వున్నానే!" [illegible]ంగా నవ్వేసేది మాలతి

అయినా నమ్మనట్లు చూసేవాడు మూర్తి.

రోజులు గడుస్తున్న కొద్దీ మాలతి మనసు సంకుల సమరమైపోయింది. సంఘర్షణతో అతను లేకుండా తనుండ లేదేమో అనిపించసాగింది. ఈ ఇల్లు.. ఈ పిల్లలు.. భర్త అన్నిటిని వదిలి వెళ్ళిపోతే అతని దగ్గరకు! ఆలోచనమాత్రంగానే వణికిపోయింది మాలతి. ఈ సంకెళ్ళని...భర్త అనురాగ పూరితమైన సంకెళ్ళని... అపరంజి బొమ్మల్లాంటి పిల్లలిద్దరి వాత్సల్య పూరితమైన... ప్రేమపూరితమయిన సంకెళ్ళని తెంచుకొని వెళ్ళిపోగలదా? అంతః సంఘర్షతో రోజురోజుకి చిక్కి శల్యమవ సాగింది మాలతి

భార్యలోని ఇదివరకటి ఉత్సాహమూ, సంతోషమూ లేకపోవడం, మన్నుతిన్న పాములా పరధ్యానంగా వుండడం మూర్తికి చాలా ఆందోళనగా అనిపించసాగింది. ఇదివరకు మంచి మంచి చీరలు కట్టుకొని, చక్కగా ముస్తాబయి తన వెంట పార్టీలకు, పికార్లకు, సినిమాలకు రావడానికి ఉత్సుకత చూపే మాలతి వున్నట్టుండి అన్నిటి మీద అలా విరక్తిగా వుండిపోవడం మూర్తికి ఆశ్చర్యమూ బాధా కలిగించాయి

"మాలతికి నేనేమన్నా లోపం చేస్తున్నానా?" అని తనలో తనే ఆలోచించుకున్నాడు. నిజానికి వివాహమయిన నాటినుండి ఈ రోజువరకు మాలతిని [illegible] ఒక్క పరుష వాక్యం కూడా అనలేదు. అలాంటి పరిస్థితి మాలతి కూడా తీసుకురాలేదు. భార్యాభర్తల మధ్య సహజంగా వచ్చే గిల్లికజ్జాలు తప్ప, పెద్దగా గొడవ పడిందెప్పుడూ లేదు. 'ఇది' కావాలని ఆమె అడగకపోయినా ఆమెకు అన్ని సౌకర్యాలు కల్పించాడు. ముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలకు తల్లయింది. ఏం తక్కువైందని మనసులో ఇంత బాధపడుతూంది మాలతి పైకి చెప్పకపోయినా కళ తగ్గిన ఆ కళ్ళు... పాలిపోయిన చెక్కిళ్ళు... పెదవులు... కాంతి తగ్గిన ఆ శరీరం... అన్నిటికీ మించి ప్రతిదానికి మన్నుతిన్న పాములా వుండడం...! మూర్తి మాలతి గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

ఈ మధ్య చిటికి మాటికి చిన్న చిన్న అనారోగ్యాలతో బాధపడుతూనే వుంది. 'ఒంట్లో బావుండలేదు' అంటూ రెండేసి రోజులు మంచమెక్కేస్తోంది

తనకు ఆప్తమిత్రుడూ, బొంబే హాస్పిటల్లో పనిచేస్తున్న డాక్టరు భాటియాని ఫోనుమీద పిలిచాడు ఇంటికి. మాలతిని టెస్టు చేసిన భాటియాకి ఏ అనారోగ్యమూ కనిపించలేదు. మానసిక వ్యధ ఏదో ఆమెనలా చేస్తూందని గ్రహించిన భాటియా మూర్తితో అదే చెప్పాడు.


"మాలతి మనసులో కుమిలిపోయేంత కష్టాలేం వున్నాయి" అనుకుంటూ ఆశ్చర్యపోయాడు, భార్య అంతరంగం తెలియని మూర్తి.

* * *

రాత్రి 11 గంటలు సూచిస్తూంది గడియారం.

డబుల్ కాట్ మీద ఒక పక్కగా ఒరిగి పడుకున్న మాలతి కళ్ళు తెరచుకొని చీకటిలోకి చూస్తూనేవుంది. ఆమెకు ఎంత ప్రయత్నించినా నిద్రావడం లేదు. ఆమెకు కొంచెం దూరంగా

### అనుభవం



పడుకున్న మూర్తి అప్పుడే. అరగంట క్రితమే సుఖ నిద్రలోకి జారిపోయాడు ఏమీ తెలియని పసివాడిలా నిశ్చింతగా నిద్రపోతున్న మూర్తికి, మాలతి మేలుకునే వుందనీగాని, ఏదో ఆలోచిస్తూందని గాని తెలియదు.

గదిలో లైటువుంటే. మాలతికి నిద్రపట్టదని, బెడ్‌రూములో నైట్ బల్బు కూడా వేయడు మూర్తి అలా చీకటిలో పైన సీలింగు వంక చూస్తూ, ఆలోచిస్తూంది మాలతి

"తన ఈ వైవాహిక జీవితంలో అసంతృప్తి అనేది ఎరుగదు...ఏలోటూలేకుండా స్వర్గ ధామంలా గడిచిపోతూంది సంసారం...అటు వంటిది...ఇన్నేళ్ళ తర్వాత తిరిగి తన జీవితంలో ప్రవేశించి, అతనికేమీ తెలియకుండానే తనలో తుఫానురేపాడు. ఏం చేయాలి తను..తను అతనిని మాడందే. అతనులేనిదే వుండలేననిపిస్తోంది... మూర్తితో తన మనసు విప్పి చెప్పుకుంటే... అర్థం చేసుకుంటాడా.. లేకుండే మూర్తితో చెప్పకుండానే వెళ్ళిపోతే అతని దగ్గరకు...రెండు చేతులూచాపి ఆదరిస్తాడా తనని. .ఎప్పుడూ పెదవి విప్పి చెప్పని తన మనసు అతను గ్రహిస్తాడా? నిత్యం ఈ మానసిక మథనతో...తనపై తను వంచన చేసుకుంటూ...భర్తని వంచిస్తూ...తనిలా గడపలేదు అది నిజం...వెళ్ళిపోవాలి తను... ఒక్కసారి అతని హృదయంపై వాలిపోయి... అతని చేతుల్లో ఒరిగిపోతేనేగాని, తనకు శాంతి లభించదు...!" మాలతి ఆలోచిస్తూనేవుంది.... వెచ్చగా కన్నీళ్ళు కణతల మీదుగా జారిపోతూ తలగడలోకి ఇంకిపోతున్నాయి

"అమ్మా...!" ఆ చీకటిలో....నిశ్శబ్దంగా వున్న గదిలో చిన్నారి సంతోష్ స్వరం భయంగా ధ్వనించింది.

వులిక్కిపడింది మాలతి నాలుగేళ్ళ సంతోష్.. రెండేళ్ళ నీలా రోజూ ఆ గదిలోనే మరో మంచం మీద విడిగా పడుకునేలా అలవాటు చేసింది. సంతోష్ పిలుపుకి మంచంమీద లేచి కూర్చుంది.

మంచం పక్కగా నిలబడివున్నాడు, సంతోష్ కళ్ళు నలుముకుంటూ.

"ఏమిటి నాన్నా!" ఆత్రుతగా అన్న మాలతి ఆ మాటలో మాతృప్రేమంతా ధ్వనించింది.

"అక్కడ నాకు భయంగా వుందమ్మా! నీ దగ్గర పడుకుంటాను!"

మాలతి హృదయం స్పందించింది. పిచ్చినాన్న! భయమెందుకురా. ఇలారా! నా దగ్గరగా పడుకో! రెండు చేతులూ చాపి సంతోష్‌ని మంచంమీదకి, తన పక్కకి గుండెల్లోకి లాక్కొని పడుకో బెట్టుకొంది

"అమ్మా... మరేమో... నాకేమో... కలొచ్చిందే ..అందుకు భయంవేసింది!" తల్లికి అంటిపెట్టుకొని పడుకొంటూ అన్నాడు.

"ఏం! కలొచ్చిందా, నాన్నా!" కొడుకు వీపు మీద చెయివేసి నిమురుతూ అడిగింది మాలతి

"అదేనమ్మా...మొన్న అమితాబ్ బచ్చన్ సినిమా చూసామే...అందులో రాక్షసుడిలా లేడూ...అలాంటి వాడేనమ్మా...నిన్ను ఎత్తుకు పోతున్నాడుట...నేనేమో నీకోసం గట్టిగా ఏడుస్తున్నానట...చెల్లి కూడా వుందమ్మా నాతో...!"

కొడుకు మాటలు వింటూనే ఎవరో కొరడాతో 'ఛెళ్ళు'న కొట్టి నట్లయింది మాలతికి.

"అమ్మా! నువ్వెక్కడికి బజార్లోకి వెళ్ళకే.. రాక్షసుడు ఎత్తుకుపోతాడు...ఇంట్లో వుండు... మనింట్లోకి రాక్షసుడు రాడుగా...వస్తే అమితాబ్ బచ్చన్‌లా డిష్యూం. డిష్యూం అని కొట్టేస్తా...!"

అమాయకంగా అంటూన్న సంతోష్ మాటలు మాలతి హృదయాన్ని కలచివేసాయి.

"ఎక్కడికి వెళ్ళను, నాన్నా! నిన్ను. చెల్లిని వదిలి ఎక్కడికి వెడతానురా, పిచ్చితండ్రీ! మీకు తల్లిప్రేమను దూరంచేసి. నాదారి నేను వెతుక్కునే స్వార్థపరురాల్ని కాదు నాన్నా! నేను ఎక్కడికి వెళ్ళను గాక వెళ్ళను!" ఏదో భావోద్వేగంతో అంటూ సంతోష్ వూపిరి ఆడక వుక్కిరి బిక్కిరయ్యేంత గట్టిగా గుండెల్లోకి తీసుకొని, సంతోష్ ముఖంమీద ముద్దుల వర్షం కురిపించింది పిచ్చిగా.

ఇవేమీ తెలియక నిద్రలోవున్న మూర్తి, అటునుంచి ఇటు ఒత్తిగిలి పడుకుంటూ 'నన్ను కూడా వదిలిపోకేం!' అంటూన్నట్లుగా ఎడం చెయి ఆమె నడుంమీదకు చేర్చి దగ్గరకు లాక్కున్నాడు.

మాలతి.

✱




## ఆరోగ్యం

ఆరోజు చర్చిల్ తొంభైయవ పుట్టినరోజు

"మీరు మరో పది పుట్టినరోజులు జరుపుకోవాలని ఆశిస్తున్నా..." అన్నాడో యువకుడు శుభాకాంక్షలు తెలుపుతూ.

"మీ ఆరోగ్యం బానేవుందిగా, తప్పక వస్తారు" అన్నాడు చర్చిల్.

-డి. స్వర్ణలత (నెల్లూరు)



## సలహా

గుర్రాన్ని తీసుకొని పశువుల డాక్టర్ దగ్గరకెళ్ళాడు గురుమూర్తి

"డాక్టర్, ఈ గుర్రం నాలుగు రోజులు బాగా నడిస్తే వారం రోజులు కుంటుతూనే నడుస్తుంది ఏం చెయ్యమంటారు?" అడిగాడు

"ఈ సారి బాగా నడుస్తున్నప్పుడు వెంటనే అమ్మేయండి" సలహా ఇచ్చాడు డాక్టర్.

-నూతన్ (గుంటూరు)

వశం

Gala Krishna ..

